# పత్తి లోడుతో వెళ్తున్న వాహనం బోల్తా

- గిరి రైతులకు తప్పని కష్టాలు ---- రోడ్డు సుకర్యం లేక అవస్థలు



పెంబి , నిర్మల్ జిల్లా : ప్రభుత్వాలు మారిన ఆదివాసీ గిరిజన గ్రామాల ప్రజల కష్టాలు మాత్రం అలాగే ఉన్నాయి. నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని పస్సుల గ్రామం వద్ద పట్టి లోడు తో వెళ్తున వాహనం పెద్ద గుంతలో పడిపోయింది .

2..లో

epaper.republichindustan.in

RNI REG.NO. TELTEL/2021/83468

# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 5 సంచిక : 356 వెల : 5/-

మంగళవారం| 31.12.2024 | ఆదిలాబాద్ | నిజామాబాద్ | వరంగల్ | మంచిర్యాల | ఆసిఫాబాద్ | నిర్మల్ | మహబూబాబాద్ హైదరాబాద్ www.republichindustan.in

## వచ్చే ఏడాది జనవరి 3 న,నాంపల్లి కోర్టుకు అల్లు అర్జున్

హైదరాబాద్, డిసెంబర్ 30 : బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ పై



# 2025 గణతంత్ర దినోత్సవ

## క్యాంపులో పాల్గొననున్న 2,361 క్యాడెట్లు.. వారిలో 917 మంది బాలికలు

ఎన్సీసీ 2025 గణతంత్ర దినోత్సవ క్యాంపు ఢిల్లీలోని కరియప్ప పరేడ్ గ్రౌండ్ లో సోమవారం సర్వ ధర్మ పూజతో ప్రారంభమైంది. 917 మంది బాలికా క్యాడెట్లు ఈ క్యాంపులో పాల్గొంటున్నారు. అతిపెద్ద సంఖ్యలో బాలికా క్యాడెట్లు పాల్గొంటున్న క్యాంపుగా ఇది నిలవనుంది. నెల రోజుల పాటు జరిగే ఈ క్యాంపులో దేశంలోని మొత్తం 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 2,361 మంది క్యాడెట్లు పాల్గొంటున్నారు.



జమ్మూ-కాశ్మీర్, లద్దాఖ్ నుంచి 114 మంది క్యాడెట్లు... ఈశాన్య ప్రాంతం నుంచి 178 మంది క్యాడెట్లు పాల్గొంటున్న ఈ కార్యక్రమం చిన్నపాటి మినీ ఇండియాను తలపిస్తోంది.

2..లో

## నదిలో పడిపోయిన పెళ్లికి వెళ్తున్న వాహనం: 71 మంది మృతి



హైదరాబాద్, డిసెంబర్ 30 : ఇథియోపియాలో ఆదివారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. పెళ్లి బృందంతో వెళ్తున్న ట్రక్కు ఒకటి నదిలో పడిపోవడం తో సుమారు 71 మంది మృతి చెందినట్లు తెలిసింది.. దక్షిణ సిడామా ప్రాంత అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, బోనా జిల్లాలో ఈ ఘోర ప్రమాదం జరిగింది.వివాహ వేడుకకు వెళ్తున్నసమయంలో.. ఈ ప్రమాదం జరిగినట్టు

2 లో

## గేమ్ ఛేంజర్ సినిమాలో 5 పాటల కోసం రూ.75 కోట్లు ఖర్చు



గేమ్ ఛేంజర్ సినిమాలో 5 పాటల కోసం రూ.75 కోట్లు ఖర్చు తాజాగా రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ చిరానికి సంబంధించి ఆసక్తికర అంశం వెల్లడైంది. ఈ సినిమాలో 5 పాటల కోసమే ఏకంగా రూ.75 కోట్లు ఖర్చు చేశారు. ఈ పాటల ట్యూన్స్, సంగీతం, లిరిక్స్, కొరియోగ్రఫీ, విజువల్స్.. ఇలా అన్నీ దేనికదే ప్రత్యేకంగా ఉండేటట్టు దర్శకుడు శంకర్ రూపొందించారు. దిల్ రాజు నిర్మాణ సారథ్యంలో నిర్మాతలు ఎక్కడా ఖర్చుకు వెనుకాడకుండా ప్రతి ఫ్రేమ్ గ్రాండియర్ గా ఉండేందుకు తమవంతు సహకారం అందించారు.

### అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మృతికి సంతాపం తెలిపిన ప్రధాని

అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మృతికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు.

సామాజిక మాధ్యమం ఎక్స్ లో చేసిన ఓ పోస్టులో ఆయన ఇలా పేర్కొన్నారు:

"అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మృతి అత్యంత బాధాకరం. ఆయన గొప్ప దార్శనికత కలిగిన రాజనీతిజ్ఞుడు. ప్రపంచ శాంతి, సామరస్యం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారు. భారత్ – అమెరికా సంబంధాలను బలోపేతం చేయడం కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిది. ఆయన కుటుంబానికి, స్నేహితులకు, అమెరికా ప్రజలకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను".

### భారత వినోద, సృజనాత్మక పరిశ్రమకు ప్రధాని పిలుపు: వేవ్స్ లో పాల్గొని అంతర్జాతీయ వేదికపై భారత సృజనాత్మక శక్తిని చాటండి



5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి యువ సృజనకారుల ఉత్తేజకరమైన, క్రియాశీల తోడ్పాటు ఊపునిస్తుంది: నరేంద్ర మోదీ

శత జయంతి సందర్భంగా భారత సినీ దిగ్గజాలకు ప్రధాని నివాళి

హైదరాబాద్ ; భారత సృజనాత్మక, వినోద రంగంలో ప్రధాన ఘట్టానికి సంబంధించి

# సరిహద్దు

## సాంకేతికతపై పట్టు సాధించడం తక్షణావసరం

**భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేలా శిక్షణ కేంద్రాలు సైనికులను సన్నద్ధం చేస్తున్నాయి: మౌ లోని ఆర్మీ వార్ కాలేజీలో రక్షణ మంత్రి**

**"సమీకరణ, ఏకీకరణ ద్వారా సాయుధ దళాలు సవాళ్లను కలిసికట్టుగా, మరింత సమర్థవంతంగా ఎదుర్కోగలవు"**



రిపబ్లిక్ హిందుస్థాన్ , ఢిల్లీ :

"నిరంతర పరిణామశీలంగా ఉన్న నేటి కాలంలో సరిహద్దు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించడం తక్షణావశ్యకత అనీ, ఈ దిశగా భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేలా మన సైనికులను సన్నద్ధం చేయడంలో సైనిక శిక్షణ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి" అని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. మధ్యప్రదేశ్ లోని మౌ లో ఉన్న ఆర్మీ వార్ కాలేజీ (ఏడబ్ల్యూసీ)లో అధికారులను ఉద్దేశించి సోమవారం ఆయన ప్రసంగించారు. యుద్ధవిధానాల్లో వస్తున్న సమూల మార్పులను ప్రస్తావిస్తూ.. సమాచార యుద్ధం, కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత యుద్ధం, పరోక్ష యుద్ధం, విద్యుదయస్కాంత యుద్ధం, అంతరిక్ష యుద్ధం, సైబర్ దాడుల వంటి సంప్రదాయేతర యుద్ధ పద్ధతులు నేటి పరిస్థితుల్లో సవాళ్లుగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు.

ఇలాంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు సైన్యం సుశిక్షితంగా, సన్నద్ధంగా ఉండాల్సిన ఆవశ్యకత ఉందని రక్షణ శాఖ మంత్రి స్పష్టం చేశారు. ఈ కృషిలో విలువైన సహకార్ని

2 లో

## న్యూ ఇయర్ సెలబ్రేషన్ పై పోలీసుల ఆంక్షలు



హైదరాబాద్, డిసెంబర్ 30 : న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ పై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. మద్యం సేవించి రోడ్లపై తిరిగితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రోడ్లపైకి వచ్చి న్యూసెన్స్ చేయొద్దంటూ మందుబా బులకు వార్నింగ్ ఇచ్చారు పోలీసులు. హైదరాబాద్ లోని మూడు కమిషనరేట్ల పరిధిలో పోలీసులు ఆంక్షలు విధించారు. మరోవైపు డ్రగ్స్ వినియోగించకుండా ఫోకస్ పెట్టిన పోలీసులు..

పలు పబ్బులలో బార్లలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. నార్కోటిక్, ఎక్సైజ్, మాదాపూర్ పోలీసులు పలు బార్లలో తనిఖీలు నిర్వహించారు. మూడు

3 లో

రిపబ్లిక్ హిందుస్థాన్ తెలుగు దినపత్రిక | మంగళవారం | హైదరాబాద్ | 31.12.2024 | www.republichindustan.in



మొదటి పేజీ తరువాయి

తెలుస్తుంది, చనిపోయిన వారిలో 68 మంది పురుషులు ముగ్గురు మహిళలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. మృతుల్లో ఎక్కువ మంది యువకులే ఉన్నట్లు తెలుస్తుంది, గాయపడిన వారిని బోనా జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ప్రాంతీయ కమ్యూనికేషన్స్ బ్యూరో సోమవారం ఉదయం ఒక ప్రకటనలో తెలియజేసింది.

ప్రభుత్వ యాజమాన్యం లోని ఇథియోపియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ ప్రకారం, ప్రయాణికులం దరూ ఒక వివాహ వేడుకలకు వెళ్లి తిరుగు ప్రయాణం లో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు, స్థానికులు తెలిపారు.

ఈరోజు ఉదయం నుండి అధికారులు నదిలో పడిపోయిన ప్రయాణికుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

**రాష్ట్రానికి రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు**




**ఆంధ్రప్రదేశ్ : రాష్ట్రంలో పారిశ్రామిక, ఇంధన రంగాల్లో రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వాటి ద్వారా 2,63,411 మందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రానికి పెట్టుబడులతో వస్తున్న సంస్థలకు అవసరమైన భూములు, మౌలిక సదుపాయాలను వేగంగా కల్పించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఒప్పందం ప్రకారం నిర్దిష్ట సమయంలో ప్రాజెక్టులు పూర్తి చేసేలా పర్యవేక్షించాలని సూచించారు.**

మొదటి పేజీ తరువాయి భాగం

అంతేకాకుండా.. యువ వినిమయ కార్యక్రమం (యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్) లో భాగంగా 14 మిత్ర దేశాల నుంచి కూడా క్యాడెట్లు, అధికారులు పాల్గొంటారు.

ఈ సందర్భంగా డీజీఎన్సీసీ లెఫ్టినెంట్ జనరల్ గుర్ బీర్పాల్ సింగ్ మాట్లాడుతూ, అత్యంత ప్రతిష్ఠాత్మక ఈ ఎన్సీసీ శిబిరానికి ఎంపికైన క్యాడెట్లను అభినందించారు. మతం, భాష, కులం వంటి అవరోధాలను అధిగమిస్తూ.. దేశమే ప్రథమమన్న స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. ఉత్తమమైన వ్యక్తిత్వం, సమగ్రత, నిస్వార్థ సేవ, సహజీవనం, సంఘటిత కృషి వంటి అత్యున్నత లక్షణాలను ప్రదర్శించాలని క్యాడెట్లకు ఆయన సూచించారు.

క్యాడెట్లలో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను బలంగా పెంపొందించడం ఈ గణతంత్ర దినోత్సవ శిబిరం ప్రధాన లక్ష్యం. శిక్షణ, సాంస్కృతిక కార్యకలాపాలలో భాగస్వామ్యం, సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం కోసం క్యాడెట్లకు ఈ వార్షిక కార్యక్రమం విలువైన అవకాశాలను అందించే వేదికగా నిలుస్తుంది. తద్వారా ఐక్యతనూ, స్ఫూర్తినీ పెంపొందిస్తుంది.

మొదటి పేజీ తరువాయి భాగం

# సరిహద్దు

## సాంకేతికతపై పట్టు సాధించడం తక్షణావసరం

అందిస్తున్నాయంటూ మౌ లోని శిక్షణ కేంద్రాన్ని అభినందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా శిక్షణ పాఠ్యాంశాలను ఈ కేంద్రాలు నిరంతరం మెరుగుపరుస్తున్నాయనీ, పోరాట సిబ్బందిని అన్ని రకాల సవాళ్లనూ ఎదుర్కొనేలా తీర్చిదిద్దుతున్నాయనీ ఆయన అభినందించారు.

2047 నాటికి దేశాన్ని వికసిత భారత్‌గా తీర్చిదిద్దాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వ దార్శనికతను శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖంగా ప్రస్తావిస్తూ.. ప్రస్తుత సమయాన్ని పరివర్తన కాలంగా అభివర్ణించారు. "భారత్ నిరంతరం అభివృద్ధి పథంలో పయనిస్తూ, శరవేగంగా తయారీ కేంద్రంగా ఎదుగుతోంది. సైనిక పరంగా చూస్తే అత్యాధునిక ఆయుధాలను సమకూర్చుకుంటున్నాం. ఇతర దేశాలకు కూడా భారత్ లో తయారైన పరికరాలను ఎగుమతి చేస్తున్నాం. దశాబ్దం క్రితం రూ.2,000 కోట్లుగా ఉన్న మన రక్షణ ఎగుమతులు నేడు రికార్డు స్థాయిలో రూ.21,000 కోట్లను దాటాయి. 2029 నాటికి రూ.50,000 కోట్ల ఎగుమతుల లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం" అని ఆయన తెలిపారు.

త్రివిధ దళాల మధ్య సమీకరణ, ఏకీకరణను బలోపేతం చేయాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని రక్షణ మంత్రి పునరుద్ఘాటించారు. తద్వారా సాయుధ దళాలు మున్ముందు మరింత మెరుగ్గా, సమర్థవంతంగా సవాళ్లను ఎదుర్కోగలవని ధీమా వ్యక్తం చేశారు. మౌ కంటోన్మెంటులో అన్ని విభాగాల అధికారులకు ఉన్నత స్థాయి శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. పదాతిదళ పాఠశాలలో ఆయుధ శిక్షణ.. మిలిటరీ టెలి కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ కళాశాల (ఎంసీటీఈ)లో కృత్రిమమేధ, ప్రసార సాంకేతికత.. ఏడబ్ల్యూసీలో నాయకత్వం - జూనియర్, సీనియర్ కమాండ్ వంటి అంశాల్లో శిక్షణ ద్వారా సమీకరణను పెంపొందించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆయన కోరారు. భవిష్యత్తులో కొందరు అధికారులు సైనిక దౌత్యవేత్తలుగా పనిచేస్తారనీ, వారు అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రయోజనాలను కాపాడేందుకు కృషిచేయాలని రాజ్ నాథ్ సింగ్ అన్నారు. "సైనిక దౌత్యవేత్తలుగా బాధ్యతల్లో ఉండే సమయంలో ఆత్మనిర్భర భారత్ అనే ప్రభుత్వ దార్శనికతను పుణికిపుచ్చుకోవాలి. స్వావలంబన ద్వారానే భారత్ తన రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకుని, అంతర్జాతీయ వేదికపై మరింత గౌరవాన్ని పొందగలదు" అని ఆయన అన్నారు.

భారత్ ను ప్రపంచంలో బలమైన ఆర్థిక, సైనిక శక్తుల్లో ఒకటిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అచంచలమైన నిబద్ధతతో ఉన్నదని రక్షణ మంత్రి పేర్కొన్నారు. "భద్రతపై పూర్తి శ్రద్ధ చూపినప్పుడే ఆర్థిక పురోభివృద్ధి సాధ్యమవుతుంది. అదేవిధంగా ఆర్థిక వ్యవస్థ బలంగా ఉన్నప్పుడే భద్రత వ్యవస్థ పటిష్ఠంగా ఉంటుంది. రెండూ ఒకదానికొకటి అనుబంధంగా ఉంటాయి. 2047 నాటికి మనం అభివృద్ధి చెందిన దేశంగా మారడమే కాకుండా.. మన సాయుధ దళాలు ప్రపంచంలోనే అత్యంత ఆధునిక, బలమైన సైన్యాలలో ఒకటిగా నిలుస్తాయి" అని ఆయన వ్యాఖ్యానించారు.

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రవచించిన విలువలైన అంకిత భావం, స్ఫూర్తిని పెంపొందించుకోవాలని రాజ్ నాథ్ సింగ్ అధికారులను కోరారు. బాబా సాహెబ్ భారత రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు, దార్శనికుడు కూడా అని ఆయన అభివర్ణించారు. ఆయన విలువలు, ఆదర్శాలను ప్రజలకు.. ముఖ్యంగా యువతకు పరిచయం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

సరిహద్దుల రక్షణలోనూ, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయక చర్యల్లోనూ సాయుధ బలగాలు ముందుంటాయని రక్షణ మంత్రి ప్రశంసించారు. "దేశ రక్షణలో ఈ అంకితభావం, నిరంతరం మారుతున్న ప్రపంచంలో మన స్వీయ నవీకరణ స్ఫూర్తి మనల్ని ఇతరుల కన్నా ముందంజలో నిలపగలవు" అని ఆయన అన్నారు.

శిక్షణలోనూ, మొత్తం యుద్ధ రంగంలో పోరాటం దిశగా సేనా నాయకులను సాధికారులను చేయడంలోనూ ఏడబ్ల్యూసీ పాత్ర, ప్రాధాన్యాలను ఆ సంస్థ వద్ద కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ హెచ్ఎస్ సాహి మంత్రికి వివరించారు. వివిధ రంగాలకు సంబంధించిన కార్యకలాపాల ఏకీకరణ, శిక్షణ పాఠ్య ప్రణాళికలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం, అలాగే సీఏపీఎఫ్ అధికారుల శిక్షణతోపాటు విద్యాసంస్థలు- విశ్వవిద్యాలయాలు- పరిశ్రమలతో నిర్వహించే పరస్పర వినిమయ కార్యక్రమాల ద్వారా శిక్షణ విధానంలో ఉండే ముఖ్యమైన దశల గురించి ఆయనకు వివరించారు. మిత్ర దేశాల అధికారులకు శిక్షణ ఇవ్వడం ద్వారా, సైనిక దౌత్యానికి ఎనలేని తోడ్పాటు అందించడం ద్వారా సంస్థ అంతర్జాతీయంగా పోషించిన పాత్రను కూడా ఆయనకు వివరించారు. సైనిక దళ ప్రధానాధికారి జనరల్ ఉపేంద్ర ద్వివేది, భారత సైన్యంలోని ఇతర సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంతకుముందు, సైనిక స్మారకం వద్ద రక్షణ మంత్రి వీర యోధులకు నివాళి అర్పించారు.

మౌ లోని ఏడబ్ల్యూసీ, ఎంసీటీఈ, సైనిక పాఠశాల, సైనిక శిక్షణ కేంద్ర యూనిట్లను రక్షణ మంత్రి ఆదివారం సందర్శించారు. ఈ సంస్థలన్నీ కలిసి భారత్ ను భద్రత పరంగా అత్యున్నతమైన స్థితిలో నిలిపాయనీ.. అలాగే బలమైన, సుసంపన్నమైన, ఉజ్వల భవిష్యత్తుకు భరోసా ఇచ్చాయనీ ఆయన వ్యాఖ్యానించారు. ఎంసీటీఈలో నిర్వహిస్తున్న క్వాంటం టెక్నాలజీ, కృత్రిమ మేధ ప్రయోగశాలలను అనుకూల యుద్ధ తంత్రాన్ని సాధించే దిశగా కీలకమైన ముందడుగుగా అభివర్ణించారు.

మొదటి పేజీ తరువాయి భాగం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ 117వ ఎపిసోడ్ లో ఉత్తేజకరమైన సమాచారాన్ని పంచుకున్నారు. జాతినుద్దేశించి ప్రసంగిస్తూ, వచ్చే ఏడాది ఫిబ్రవరి 5-9 మధ్య ప్రపంచ శ్రవ్య దృశ్య వినోద సదస్సు (వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ – వేవ్స్)ను మొదటిసారిగా భారత్ లో నిర్వహించబోతున్నట్టు ప్రకటించారు.

వేవ్స్ సదస్సు: భారత సృజనాత్మక ప్రతిభకు అంతర్జాతీయ వేదిక ప్రపంచంలోని ఆర్థిక దిగ్గజాలు సమావేశమయ్యే దావోస్ వంటి కార్యక్రమాలతో వేవ్స్ సదస్సును పోలుస్తూ.. "భారత సృజనాత్మక ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప అవకాశం రాబోతున్నది. మీడియా, వినోద పరిశ్రమకు చెందిన దిగ్గజాలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సృజనకారులందరూ భారత్ కు వస్తారు. సృజనాత్మక రంగంలో భారత్ ను అంతర్జాతీయ వేదికగా నిలిపే దిశగా ఈ సదస్సు ముఖ్యమైన ముందడుగు" అని ప్రధానమంత్రి ప్రముఖంగా పేర్కొన్నారు.

వేవ్స్ సన్నాహకాల్లో యువ సృజనకారుల పాత్ర కీలకమైనదనీ, భారత సృజనాత్మక రంగపు చేతనాత్మకమైన స్ఫూర్తిని అది ప్రతిబింబిస్తుందని ఉద్ఘాటించారు. దేశ యువత ఉత్సాహమూ, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ త్వరితంగా వృద్ధి చెందడంలో వారి పాత్రా గర్వకారణమని ప్రధానమంత్రి అన్నారు. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా పురోగమించడంలో భారత్ కు అది కీలకమైన చోదకంగా ఉపయోగపడుతుందన్నారు.

"మీరు యువ సృజనకారులైనా, లబ్ధ ప్రతిష్ఠులైన ప్రముఖులైనా.. మీది బాలీవుడ్ అయినా, ప్రాంతీయ సినిమా అయినా.. టీవీ పరిశ్రమ నిష్ణాతులైనా లేదా యానిమేషన్ - గేమింగ్ నిపుణులైనా లేదా వినోద సాంకేతికతలో ఆవిష్కర్తలైనా.. వేవ్స్ సదస్సులో భాగం కావాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను" అని ఆయన అన్నారు. వినోద, సృజనాత్మక పరిశ్రమల్లో భాగస్వాములందరినీ వేవ్స్ సదస్సులో క్రియాశీలకంగా పాల్గొనవలసిందిగా ప్రధానమంత్రి విజ్ఞప్తి చేశారు.

సహకారాన్ని పెంపొందించడంతోపాటు ప్రపంచ స్థాయి సృజనాత్మక రంగ కేంద్రంగా భారత సామర్థ్యాన్ని చాటుతూ.. భారత సృజనాత్మక ప్రతిభకు అంతర్జాతీయ వేదికగా నిలిచేందుకు వేవ్స్ సదస్సు సిద్ధమవుతోంది. యానిమేషన్, గేమింగ్, వినోద సాంకేతికత, ప్రాంతీయ ప్రధానస్రవంతి సినిమాలలో భారత పురోగతిని కూడా ఇది ప్రముఖంగా చాటుతుంది. భారత సృజనాత్మక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న ప్రధానమంత్రి.. మీడియా, వినోద రంగాల్లో అంతర్జాతీయ అగ్రగామిగా భారత స్థానాన్ని సుస్థిరం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**శత జయంతి సందర్భంగా సినీ దిగ్గజాల సంస్మరణ**

పలువురు భారత సినీ దిగ్గజాల శత జయంత్యుత్సవాల సందర్భంగా ప్రధానమంత్రి హృదయపూర్వక నివాళి అర్పించారు. చిరస్మరణీయమైన తన చిత్రాల ద్వారా భారత కళాత్మక శక్తిని రాజ్ కపూర్ చాటి చెప్పారనీ, మంత్ర ముగ్ధులను చేయగల మహమ్మద్ రఫీ గాత్రం అన్ని తరాల్లోనూ ప్రతిధ్వనిస్తుందనీ, భారతీయ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ తెలుగు సినిమాను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో అక్కినేని నాగేశ్వరరావు విశేషంగా కృషి చేశారనీ ప్రధానమంత్రి గుర్తుచేశారు. ఐక్యతా స్ఫూర్తినీ, అవగాహననూ కలిగించేలా తపన్ సిన్హా సామాజిక స్పృహతో సినిమాలు తీశారన్నారు. భారత చలనచిత్ర రంగంలో స్వర్ణయుగాన్ని రూపుదిద్దడంతోపాటు... భారతయ సాంస్కృతిక వారసత్వాన్ని ఈ దిగ్గజాలు ఏ విధంగా బలోపేతం చేశారో శ్రీ మోదీ ప్రముఖంగా ప్రస్తావించారు. తరతరాలకూ ఆరాధ్యనీయమైన, అందరిలోనూ స్ఫూర్తిని నింపగల శాశ్వతమైన వారసత్వాన్ని వారు మిగిల్చారన్నారు.

55వ భారత అంతర్జాతీయ చలనచిత్రోత్సవం (ఇఫీ) సందర్భంగా కూడా రాజ్ కపూర్, తపన్ సిన్హా, అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్నార్), మహమ్మద్ రఫీలకు వారి అద్వితీయమైన ఘనతను స్మరించుకుంటూ ప్రదర్శనలు, ముఖాముఖి వంటి కార్యక్రమాల ద్వారా నివాళి అర్పించడమూ.. తద్వారా ఈ దిగ్గజాల సేవలను సినిమా ప్రపంచానికి చాటడమూ తెలిసిందే.

# మైక్రోసాఫ్ట్ సిఈఓ తో సిఎం భేటి



రిపబ్లిక్ హిందుస్థాన్ , హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ టెక్ దిగ్గజ మైక్రోసాఫ్ట్ సంస్థ చైర్మన్ & సీఈవో సత్య నాదెళ్ల తో భేటీ అయ్యారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి సీఎం హైదరాబాద్‌లోని సత్య నాదెళ్ల నివాసంలో సమావేశమయ్యారు. తెలంగాణ పరభుత్వం చేపట్టే అన్ని కారయకరమాల్లో భాగస్వామిగా ఉండాలనే తమ నిబద్ధతను కొనసాగిస్తామని సత్య నాదెళ్ల గారు తెలిపారు. ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధి, భవిషయత్ అవసరాలకు తగినట్లు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చే విషయంలో ముఖయమంత్రి గారి దారశనికతను సత్య నాదెళ్ల గారు పరశంసించారు. ప్రజా ప్రభుత్వం తలపెట్టిన నైపుణాభివృద్ధి, మెరుగైన మౌలిక వసతల కల్పన వంటి అంశాలు ఆర్థికాభివృద్ధికి దోహదపడటంతో పాటు హైదరాబాద్‌ను ప్రపంచంలోని టాప్ నగరాల్లో ఉంచగలవని సత్య నాదెళ్ల అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ రంగంలో హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా తీర్చిదిద్దేలా రాష్ట్ర పరభుత్వం ఏఐ, Gen AI, క్లౌడ్ ఆధారిత వయవసథల అభివృద్ధిపై దృష్టి సారించిందని, ఈ ప్రయత్నాలకు మైక్రోసాఫ్ట్ సంస్థ కూడా మదదతుగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సత్య నాదెల్ల కి విజఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని తొలి సాంకేతిక సంస్థల్లో మైక్రోసాఫ్ట్ ఒకటని, పరస్తుతం 10,000 మందికి ఉపాధి కల్పిస్తోన్న విషయాన్ని గుర్తుచేసిన ముఖ్యమంత్రి గారు.. రాష్ట్రంలోని 600 మెగావాట్ల (MW) సామర్థ్యం కలిగిన డేటా సెంటర్ లోనూ మైక్రోసాఫ్ట్ పెట్టుబడి పెట్టిన అంశాన్ని ప్రస్తావిస్తూ హైదరాబాద్‌తో పాటు తెలంగాణవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ పెట్టుబడులను విస్తరిస్తున్నందుకు సత్య నాదెళల్‌గారికి కృతజఞతలు తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, ఫ్యూచర్ సిటీ, కొత్త మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల అభివృద్ధి, రాష్ట్రంలో మౌలిక వసతులు కల్పనకు అమలు చేస్తున్న ప్రణాళికలు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వంటి సంస్థల ద్వారా పరిశ్రమలకు అవసరమైన ప్రతిభావంతులను అందుబాటులో ఉంచేందుకు ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు సత్య నాదెళ్ల గారికి వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ పరధాన కారయదరశి శాంతికుమారి గారు, ఐటీ, పరిశ్రమల శాఖ పరత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ గారు, ముఖయమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి గారు పాల్గొన్నారు.

మొదటి పేజి తరువాయి భాగం

కమిషనరేట్ల పరిధిలో కఠినమైన నిబంధనలు ఉంటాయని తెలిపారు... మరోవైపు న్యూఇయర్ వేడుకలకు సంబంధించి మూడు కమిషనరేట్ల పరిధి లో పోలీసులు కఠినమైన నిబంధనలు అమలు చేశారు. డబ్బులు , బార్లలో ఈవెంట్లకు సంబంధించి అనుమతి ఉన్న వారిని మాత్రమే న్యూఇయర్ వేడుకలు నిర్వహించాలని పోలీసులు తేల్చి చెప్పారు.

జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారుగా 34 పబ్ లు ఉన్నాయి. అందు లో 4పబ్ లకు ఈసారి నూ తన సంవత్సర వేడుకల నిర్వహణకు అనుమతి నిరాకరించారు పోలీసులు.

# మంగళవారం రాత్రి ఫ్లైఓవర్లు బంద్




హైదరాబాద్ : న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ లో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో నగరంలోని అన్ని ఫ్లై ఓవర్లను బంద్ చేయాలని పోలీసులు నిర్ణయించారు. డిసెంబర్ 31న రాత్రి 10 గంటల తర్వాత బైకులు, వాణిజ్య వాహనాలకు ఫ్లై ఓవర్లకు అనుమతి ఉండదని పోలీసులు తెలిపారు. గత ఏడాది అనుభవాల దృష్ట్యా అతివేగంతో దూసుకెళ్లే ప్రమాదం పొంచి ఉందని ఈ నిర్ణయం తీసుకున్నారు.

## పోలీసుల ప్రత్యేక దృష్టి

న్యూ ఇయర్ వేడుకలపై తెలంగాణ పోలీస్ శాఖ ప్రత్యేకంగా నిఘా వేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రగ్స్ రహిత తెలంగాణ, డ్రగ్స్ రహిత హైదరాబాద్ లక్ష్యాలను నిర్దేశించిన నేపథ్యంలో పోలీస్ శాఖలోని అన్ని విభాగాలు న్యూ ఇయర్ వేడుకలపై ఫోకస్ చేశాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు నగర శివారుల్లో జరిగే పార్టీలపై ప్రత్యేకంగా నిఘా పెట్టనున్నట్టు తెలుస్తోంది. అలాగే పలు జిల్లాల్లోని ముఖ్య నగరాల్లో, ఫామ్ హౌస్‌లు, బార్లు, రెస్టారెంట్లు, పబ్‌లు, హోటళ్లపై పోలీస్ శాఖ ఓ కన్నేసి ఉంచింది. న్యూ ఇయర్ వేడుకలపై సివిల్ పోలీస్‌తో పాటు నార్కోటిక్, ఎక్సైజ్, ఎస్ఓటి పోలీస్ విభాగాలు కూడా అలర్ట్ అయ్యాయి. వేడుకల్లో భాగంగా ఆకస్మిక తనిఖీలకు ప్లాన్ చేసుకున్నట్టు సమాచారం. ఇందులో భాగంగానే ఇప్పటికే హైదరాబాద్, మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బార్ అండ్ రెస్టారెంట్స్, పబ్స్ , హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు ప్రారంభించారు. బార్లు, పబ్‌ల లైసెన్స్ తనిఖీ చేశారు.

## మైనర్లను అనుమతిస్తే కేసులే

కొత్త ఏడాది వేడుకల్లో మైనర్లను బార్లు, పబ్‌లకు అనుమతిస్తే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. డీజేలతో హంగామా చేయవద్దని, నిషేధానికి సహకరించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా సౌండ్ పొల్యుష్యన్‌కు కారణంగా కాకుండా చూసుకోవాలని పబ్ యజమానులకు ఆదేశాలిచ్చారు.

# జగిత్యాల జిల్లాలో పెద్దపులి కలకలం



జగిత్యాల జిల్లా: డిసెంబర్ 30
జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం రంగారావుపేట గ్రామ శివారు ప్రాంతాల్లో చిరుత పులి కలకలం రేపుతుంది. ఓ ఫామ్ హౌస్ దగ్గర కుక్క చనిపోయి ఉంది, ఏదో జంతువు పీక్కుతిన్నట్లు ఆదివారం సాయంత్రం గ్రామస్తులు గమనించారు. స్థానికుల కథనం ప్రకారం మెట్ పల్లి మండలం రంగా రావుపేట గ్రామ శివారులో ఆదివారం చిరుత సంచ రించి ఓ శునకం పై దాడికి పాల్పడినట్లు చిరుతపులి ఆనవాళ్లు కనిపించాయని, గ్రామస్తులు తెలిపారు..
ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించడంతో ఫారెస్ట్ అధికారులు హుటా హుటిన సంఘటనా స్థలా నికి చేరుకుని గాయపడిన శునకాన్ని పరిశీలించారు. సమీపంలో చిరుత కాలి ముద్రలు కనబడడంతో దాన్ని సేకరించి, ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపనున్నట్లు తెలిపారు. కాలి ముద్రలను బట్టి చూస్తే కచ్చితంగా చిరుత పులి సంచరిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు.
దీంతో ఫారెస్ట్ అధికారులు గాలింపు చర్యలు చేపట్టా రు. గ్రామ ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు సూచించారు.




సోమవారం తెల్లవారుజామున బ్రేకులు ఫెయిల్ అయి వాహనం బోల్తా పడింది. అయితే రోడ్డు సౌకర్యం ఉంది ఉంటె ప్రమాదం జరిగేది కాదు అని స్థానికులు తెలిపారు . బ్రిడ్జి లేకపోవడంలో ప్రమాదకర పరిస్థితి ఉన్న ఇలా ప్రాణాలకు తెగించి పంటను అమ్ముకోవడానికి వెళ్ళాల్సి వస్తుంది . నిర్మల్ జిల్లా పెంబి మండలం పస్పుల గ్రామంలో పత్తిలోడు నింపుకొని కడెం వాగు దాటుతున్న సమయంలో బ్రేకులు ఫెయిల్ అయి అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్ రాజేందర్ బాగానే ఉన్నట్టు గ్రామస్తులు తెలిపారు. పస్పుల వంతెన బాగుంటే ఇదంతా జరిగేదే కాదని గ్రామస్తుల అభిప్రాయం.



## ములుగు జిల్లాలో బైక్ ను ఢీ కొట్టిన కారు: ఒకరు మృతి



ములుగు జిల్లా: డిసెంబర్ 30 : ములుగు జిల్లా వేంకటా పూర్ మండలం జవహర్ నగర్ సమీపంలోని గట్టమ్మ టెంపుల్ సమీపంలో ఈరోజు మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది

హరిత కాకతీయ హోటల్ వద్ద మధ్యాహ్నం జరిగిన ప్రమాదంలో నందికొండూరు సతీష్ బాబు (33) అక్కడి కక్కడే మృతి చెందాడు.

గోవిందరావుపేట నుంచి ములుగుకు వస్తున్న కారు ములుగు నుంచి పస్రాకు వెళ్తున్న బైక్ ను అతివేగం తో ఢీ కొట్టిందని స్థానికులు చెబుతున్నారు.

దీంతో యువకుడు అక్కడి కక్కడే మృతి చెందాడు. కారు డ్రైవరు పరారీలో ఉన్నట్లు తెలిసింది, అయితే కారు డ్రైవర్ పిట్టల వెంకటేష్ గా గుర్తించారు.

ఈ ప్రమాద ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు భారతరత్న?

హైదరాబాద్: డిసెంబర్ 30 : దేశానికి మన్మోహన్ సింగ్ విశిష్టమైన సేవలు అందించారని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. నిర్మాణాత్మక సంస్కరణల అమలులో మన్మోహన్ సింగ్‌ది కీలక పాత్ర అని వ్యాఖ్యానించారు. మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసింది, తెలంగాణ బిల్లు పార్లమెంట్ లో పెట్టింది మన్మోహన్ సింగ్, నాయకత్వమేనని.. తెలంగాణకు మన్మోహన్ సింగ్, ఆత్మబంధువని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి పురుడు పోసిన డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు 4 కోట్ల మంది తరఫున నివాళులర్పిస్తున్నామని చెప్పారు.



తెలంగాణ ప్రజల గుండెల్లో మన్మోహన్ సింగ్ స్థానం శాశ్వతమని స్పష్టం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం ఈ దేశానికి తీరని లోటు. మౌనముని అంటూ ఎన్ని విమర్శలు వచ్చినా.. ఆయన తన సహనాన్ని కోల్పోలేదు. దేశాన్ని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడంపైనే ఆయన దృష్టిసారించారు.

ఆర్థిక, రాజకీయ అంశాల్లో ఆదర్శంగా తీసుకునే వారిలో మన్మోహన్ సింగ్ మొదటి వరుసలో ఉంటారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆనాడు పార్లమెంటు సభ్యులుగా మాతో పాటు ఆయన ఢిల్లీలో నిరసనలో పాల్గొన్నారు.

ఇది మాకు జీవిత కాలం గుర్తుండిపోయే సంఘటన' అని రేవంత్ వ్యాఖ్యానించారు.


మొదటి పేజి తరువాయి భాగం

విచారణను వచ్చే ఏడాది జనవరి 3 కు వాయిదా వేసింది నాంపల్లి కోర్టు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ ప్రస్తుతం మధ్యంతర బెయిల్ పై ఉన్నారు.




రెగ్యులర్ బెయిల్ మం జూరు చేయాలని కోరుతూ డిసెంబర్ 24న ఆయన నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ ను కొట్టివేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. డిసెంబర్ 4న సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరగడానికి అల్లు అర్జున్ కారణమని ఆయన వాదించారు. అల్లు అర్జున్ ను డిసెంబర్ 13న చిక్కడపల్లి పోలీసు లు అరెస్ట్ చేశారు. అదే రోజున హైకోర్టు ఆయనకు నాలుగు వారాల మధ్యం తర బెయిల్ మంజూరు చేసింది. రెగ్యులర్ బెయిల్ కోసం నాంపల్లి కోర్టులో పిటి షన్ దాఖలు చేయాలని హైకోర్టు సూచించింది. నాంపల్లి కోర్టులో రెగ్యులర్ బెయిల్ పిటిషన్ వేశారు ఈ సూచన మేరకు అల్లు అర్జున్ తరఫు న్యాయవా దులు

## నేటి రాశి ఫలాలు - 2024

| | |
|---|---|
| మేష రాశి (Aries):  | ఓపిక మరియు తెగువ ఉంటే మంచి నిర్ణయాలు తీసుకోగలరు. స్నేహితుల మరియు కుటుంబ సభ్యుల నుండి మద్దతు పొందవచ్చు. |
| వృషభ రాశి (Taurus):  | మీరు మీ ఆర్థిక విషయాలలో సజావుగా ఉండండి. కొత్త సంబంధాలు ప్రోత్సాహకరంగా ఉండవచ్చు. |
| మిథున రాశి (Gemini):  | కొత్త పనులు ప్రారంభించడం మంచిది. మిత్రులతో సంబంధాలపై శ్రద్ధ పెట్టండి. |
| కర్కాటక రాశి (Cancer):  | ఆరోగ్యానికి సంబంధించిన విషయాలలో జాగ్రత్తగా ఉండండి. కుటుంబ సభ్యులతో గడపడం సమయాన్ని ఆనందించండి |
| సింహ రాశి (Leo):  | మీ కెరీర్ విషయాలలో మంచి పురోగతి సాధించవచ్చు. కొత్త అవకాశాలను స్వాగతించండి. |
| కన్య రాశి (Virgo):  | మీ ఆలోచనలు మరియు అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తీకరించండి. బంధుమిత్రులతో సహకరించడం మంచిది. |
| తుల రాశి (Libra):  | మీ సృజనాత్మకతను ఉపయోగించి కొత్త ప్రాజెక్టులు చేపట్టండి. ఆర్థిక పరిస్థితులు స్థిరంగా ఉండవచ్చు. |
| వృశ్చిక రాశి (Scorpio):  | మీ ఉద్వేగాలను నియంత్రించండి. మీ లక్ష్యాలను సాధించడంలో ఏకాగ్రత ప్రదర్శించండి. |
| ధనుస్సు రాశి(Sagittarius):  | మీ పర్యటనలు మరియు ప్రయాణాల విషయంలో ఆనందం పొందవచ్చు. స్నేహితులతో సరదాగా గడపండి |
| మకర రాశి (Capricorn):  | మీ పనిలో నిబద్ధత ప్రదర్శించండి. ఆర్థిక విషయాల్లో స్థిరత్వం సాధించండి. |
| కుంభ రాశి (Aquarius):  | సృజనాత్మక విషయాలలో పరిశీలన చేయండి. మిత్రులతో ఉన్నతమైన సమయం గడపండి. |
| మీన రాశి (Pisces):  | మీ ఆరోగ్య విషయాల్లో శ్రద్ధ తీసుకోండి. మీకు ముఖ్యమైన వ్యక్తులతో సంబంధాలు బలపరచండి. |

నోట్: ఇవి సాధారణ సూచనలు మాత్రమే. వాస్తవ ఫలితాలు మీ వ్యక్తిగత పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. మీరు మరింత సమాచారం కోసం ఆసక్తి చూపించవచ్చు.

Printed , Published , Edited and Owned by Rathod Raju , Printed at Jai Bhavani Printing Press (Individual EDITOR And owner of printing press ) , H.No. 2-42 , Village : Jamidi Mdl . Ichoda Dist . Adilabad . , State : Telangana , Pin code - 504 307 ( T.S. ) , RNI Reg.No: TELTEL/2021/83468 EDITOR : RATHOD RAJU , Contact Numbers : 9908940762 , 8985614333 . Email : rhdaily.in@gmail.com .web : www.republichindustan.com